14/5/13.

# ఘనంగా మాతృదినోత్సవం

**ముంబయి, న్యూస్‌టుడే:** మాతృదినోత్సవం పురస్కరించుకొని ఆంధ్రమహాసభ మహిళాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అమ్మ గొప్పతనం గురించి ముఖ్యఅతిథి డా. గాయత్రీదేవి వివరించారు. ఆమెను పుష్పగుచ్ఛం, జ్ఞాపికతో ఈ సందర్భంగా సత్కరించారు. నటరవి గ్రూపు ఆధ్వర్యంలో కళాకారులు కథక్ నృత్యాలను ప్రదర్శించారు. అనంతరం బజ్జీల తయారీ పోటీలలో ముగ్గురు విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆటాపాటా కార్యక్రమాన్ని నిర్వహించారు. మాతృత్వపు విలువలు మంటగలుస్తున్న కాలంలో అమ్మ గొప్పతనం చాటేలా ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళాశాఖ అధ్యక్షురాలు పి. భారతలక్ష్మి, కార్యదర్శి ఎస్. లత తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు, నిర్వాహకులు